


# పక్షవాతానికి ఆయుర్వేద పరిష్కారం





డా. జి.రవీందర్ రెడ్డి యం.డి (ఆయుర్వేదం)
(9000125432)

శరీరంలో కొంతభాగం స్పర్శ జ్ఞానం కోల్పోవడాన్ని పక్షవాతం అని అంటారు. ఆయుర్వేదంలో దీన్ని వాతరోగాలలో అభివర్ణించారు.

## కారణాలనేకం

నరాలకు సంబంధించిన చాలా రకాలైన సమస్యలవల్ల పక్షవాతం వచ్చే ప్రమాదం ఉంది. ముఖ్యంగా అధిక రక్తపోటువల్ల వచ్చే స్ట్రోక్ దీనికి ముఖ్యకారణం. మస్తిష్కస్రోతోవరోధం. ఈ స్రోతోవరోధంవల్ల శోషలేక ధమనులు పగిలి రక్తస్రావం కూడా అవుతుంది. మెదడు నందలి ఏ భాగంలో ఈ సమస్య వస్తుందో దానికి వ్యతిరేకంగా ఉండే అవయవ భాగాలను కదల్చలేకపోవడం లేదా స్పర్శజ్ఞానం కోల్పోవడం వంటివి జరుగుతాయి. తలకు బలమైన దెబ్బలు తగిలినప్పుడు కూడా రక్తస్రావం జరిగి పక్షవాతం వస్తుంది. వెన్ను భాగంలో దెబ్బలవల్ల కొన్ని రకాల జబ్బుల ఫలితంగా కూడా పక్షవాతం వచ్చేందుకు అవకాశం ఉంటుంది.

## ఎవరిలో ఎక్కువ

ఇది ముఖ్యంగా 50 సంవత్సరాల పైబడిన వారిలో అధికంగా వచ్చే అవకాశం ఉంటుంది. ఆయుర్వేద సంహితలో చెప్పినట్టు శరీరంలో అధికంగా ప్రకోపించిన వాతంవల్ల శిరస్సు భాగం, శిరస్సులో ఉండే ధమనులు ప్రభావానికి లోనవుతాయి. ఫలితంగా పక్షవాతం వస్తుంది.

## లక్షణాలు

- కాళ్ళు, చేతులలో స్పర్శ తగ్గటం, ఒక్కొక్కసారి మాటలు సరిగా మాట్లాడలేక పోవడం
- కాళ్లు చేతులలో వణుకు
- చూపు మందగించడం
- మల మూత్రాల మీద నియంత్రణ కోల్పోవడం
- జ్ఞాపకశక్తి తగ్గిపోవడం మొదలైనవాటి ఫలితంగా పక్షవాతం వస్తుంది.

## రకాలు

పక్షవాతం 5 రకాలుగా ఉంటుంది.

**మోనో ప్లీజియా** – దీనిని ఆయుర్వేదంలో ఏకాంగ వాతం అంటారు. ఒకచేయి లేదా ఒక కాలులో స్పర్శ హాని కలుగుతుంది.

**డైప్లీజియా** – దీనిలో రెండు చేతులు లేదా రెండు కాళ్లలో స్పర్శ హాని కలుగుతుంది.

**పారప్లీజియా** – దీనిలో మెడ, వీపు భాగం, కాళ్లు చచ్చుబడతాయి.

**హెమీ ప్లీజియా** – దీనిలో శరీరంలో ఒక అర్ధభాగం అంటే ఒక కాలు, ఒక చేయిలో చేష్టాహాని జరుగుతుంది.

**క్వాడ్రీపిలజియా**– దీంట్లో మెడ, వీపు భాగం రెండు చేతులు, రెండు కాళ్లు కూడా చచ్చుబడిపోతాయి.

## పరీక్షలు

ఈ సమస్యను ఎంత తొందరగా నిర్ధారించ గలిగితే చికిత్స అంత సులభతరమవుతుంది.

## ఆయుర్వేద చికిత్స

స్ట్రోక్ వచ్చినప్పుడు దాన్ని కంట్రోల్ చేసే అవకాశాలు ఆయుర్వేదంలో చాలా తక్కువ. కానీ ఒకసారి మెదడులో జరిగిన రక్తస్రావం ఆగిన తర్వాత దానివల్ల వచ్చే దుష్ప్రభావాలను తగ్గించడం చాలా ముఖ్యం. దీనికి ఆయుర్వేదం చాలా బాగా తోడ్పడుతుంది.

## చికిత్సా విధానాలు

**స్నేహనం** – స్పర్శ కోల్పోయిన అవయవ భాగాలను అనేక రకాల ఔషధాలతో అభ్యంగనం చేయించడం.

**స్వేదం**– ఔషధసిద్ధ కషాయంతో శరీర భాగాలకు ఆవిరి రూపంలో స్వేదక్రియ చేయడం.

**స్నేహ యుక్త విరేచనం**– ఔషధ సిద్ధ తైలాలతో విరేచనం చేయించడం ముఖ్యమైంది.

**వస్తికర్మ**– ఇది చాలా ముఖ్యమైన చికిత్స. దీనితో వస్తీ కర్మ పక్షవాతంలో చాలా ముఖ్యమైంది. ఈ వస్తికర్మ వల్ల అవయవములు చాలా త్వరగా స్వాధీనంలోకి వస్తాయి. వీటిలో ముఖ్యంగా నస్యకర్మ, శిరోపిఛు, శిరోవస్తీ ఉపయోగ పడతాయి.

పైన వివరించిన పంచకర్మ చికిత్సలతో పాటు ఆయుర్వేదంలో చాలా మంచి ఔషధాలు ఉన్నాయి. వీటిలో బృహత్వాత చింతామణి, రాజ శిరోభూషణం, యోగేంద్ర రస, ఏకాంగ వీరరస వంటివి. దివ్యఔషధాల సహాయంతో, వైద్యుల పర్యవేక్షణలో పరిపూర్ణ చికిత్స కలదు.

## గమనిక

పక్షవాతం వచ్చిన వారు ఎంత త్వరగా పై చికిత్సలు మొదలుపెడితే అంత త్వరగా అవయవాలు స్వాధీనంలోకి వస్తాయి.



# క్యాన్సర్ వ్యాధికి హోమియోవైద్యం



శ్రీమాన్ డా. పావులూరి కృష్ణచౌదరి, హైదరాబాద్

## సమస్య

క్యాన్సర్, జిగురులాంటి చిక్కటి పసుపు పచ్చ స్రావాలు, జిగురుగా తెల్ల మైల, అన్నకోశంలో పుండు, సైనుసైటిస్, బ్రాంకైటిస్, చెవి నుండి చీము

హోమియో వైద్యంలో క్యాన్సర్‌కు ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన ఔషధం హైడ్రాస్టిస్. హోమియోలో ఇతరత్రా ఔషధాలన్నింటి కన్న హైడ్రాస్టిస్ అత్యంత ప్రయోజనకర క్యాన్సర్ ఔషధమని ప్రశంసించాడు ప్రముఖ వైద్యుడు డా. క్లార్క్. ఇది వృక్ష సంబంధమైంది. 'గోల్డెన్ సీల్' అనే మొక్కల వేళ్ళ నుండి దీన్ని తయారు చేస్తారు. ఈ వేళ్ళు పసుపు పచ్చగా బంగారం రంగులో కన్పిస్తాయి. ఈ వేళ్ల నుండి తయారయ్యే ద్రావణం (టింక్చర్) జిగురు పొరలపై అధిక ప్రభావం చూపిస్తుంది. జిగురు పొరలు- అంటే మరేవో కాదు. మన శరీరంలోని శ్వాసా వయవాలూ, జీర్ణావయవాలే! ఈ అవయవాల మీదే కాదు, గ్రంథులూ కాలేయం మీద కూడా ప్రభావం చూపుతుందీ ఔషధం!

పేగులు, కాలేయం, రొమ్ముల్లో క్యాన్సర్ తలెత్తితే ఇది ప్రత్యేక ఔషధం. అంతేగాదు, ఏ అవయవంలో తలెత్తిన క్యాన్సర్‌కైనా... అది తొలిదశలో ఉంటే దీన్ని ప్రయోజనకర ఔషధంగా గుర్తుంచుకోవాలి. ఈ రోగులు వయోవృద్ధులై ఉంటారు. బక్కగా ఉంటారు. నిస్త్రాణ. జీవన సమరంలో అలసిపోయి ఉంటారు. దీర్ఘవ్యాధులకు గురై ఉంటారు. శ్వాసావయవాలకు సంబంధించి శ్లేష్మం పడుతుంటుంది. సైనుసైటిస్. అరుచి. శ్వాసావయవాల్లో రుగ్మత కారణంగా ధారాళంగా చిక్కటి, జిగురులా కఫం కనిపిస్తుంది. పసుపు పచ్చని రంగులో ఉంటుంది.

శ్వాసావయవ బాధలకు అన్నకోశ బాధలు కూడా తోడుగావచ్చు. అజీర్తి. తిన్న తరువాత కూడా ఏమీ తిననట్లే అనిపిస్తుంటుంది. మలబద్ధకం. రోజుల తరబడి మల విసర్జన చేయాలని కూడా అనిపించదు. తాగుడు అలవాటు ఉండొచ్చు. దానివల్ల కాలేయం (లివర్) కూడా దెబ్బతిని ఉండొచ్చు.

ప్రత్యక్షంగా ముక్కునుండి పసుపు పచ్చని, జిగురుతో కూడిన స్రావాలు కనిపిస్తాయి. స్త్రీలు జిగురుగా ఉండే తెల్లమైలతో బాధపడుతుండొచ్చు. క్యాన్సర్ వ్యాధికి గురైనప్పుడు పుండ్లు, చిక్కని స్రావం గుర్తుంచుకోదగిన లక్షణం. రొమ్ముల్లో క్యాన్సర్ అయితే చనుమొనలు లోనికి పీక్కుపోవడం జరుగుతుంది. పుండు పడినట్లయితే కత్తితో పొడిచినట్లుగా భరింపరాని నొప్పులు, చురుకు పోట్లు, లివర్‌వ్యాధి, పచ్చకామెర్లు కన్పించవచ్చు. నాలుక పెద్దదిగా కనిపిస్తుంది. పళ్ళ అరాబులు స్పష్టంగా కనిపిస్తాయి. మూత్రకోశం ఇన్ఫెక్షన్. మూత్రంలో జిగురు మొదలైనవి గుర్తుంచుకోదగ్గ లక్షణాలే.

### హైడ్రాస్టిన్ వ్యక్తులను గుర్తించేదెలా?

- చిక్కగా, తీగలా సాగే పసుపు రంగు స్రావాలుంటే
- జిగురు పొరలలో ఇన్ఫెక్షన్, ధారాళంగా స్రావాలుంటే
- నాలుక పెద్దదిగా, అంచులపై స్పష్టంగా అరాబులు కన్పిస్తే
- రక్తస్రావాలు, తాకినా రక్తస్రావం, రతి అనంతరం రక్తం కన్పిస్తే
- లివర్ పెద్దదై, మలబద్ధకం జాస్తిగా ఉంటే
- చెమటలు అధికం. భరించరానంత దుర్వాసనతో ఉంటే
- చర్మం పసుపు రంగులో ఉండి, పచ్చగా కామెర్లకు గురైతే
- బక్కచిక్కి నిస్త్రాణంగా ఉంటే
- రొమ్ముల క్యాన్సర్, పీక్కుపోయినట్లుండే చనుమొనలు, కత్తితో పొడిచినట్లు నొప్పులుంటే
- పుండ్లు, కణజాలం (గ్రాన్యులేషన్) నొప్పులు కన్పిస్తే
- తాకినంతనే రక్తస్రావం, తెల్లస్రావం, జిగురుగా చిక్కగా కనిపిస్తే

### హైడ్రాస్టిస్‌కు సంబంధించి మరికొన్ని వివరాలు

ఇది శరీరంలోని జిగురుపొరల (మ్యూకస్ ముంబ్రేన్స్) ఇన్ఫెక్షన్‌కు ప్రత్యేక ఔషధం. రక్తస్రావం కూడా తోడవుతుంది. గొంతు కావచ్చు, గర్భాశయం-మూత్రకోశం కావచ్చు. ఈ అవయవాల లోపలి జిగురు పొరల్లో చిక్కని, రంగుతో తీగసాగుతున్నట్లు కన్పిస్తుంది. కాండ్రించి ఉమ్మితే జిగురు స్రావం, మల, మూత్రాలలో జిగురు కనిపిస్తుంటుంది. అందుకే ఈ ఔషధం 'మ్యూకస్ రెమిడీ'గా పేరుగాంచింది. క్యాన్సర్ దశకు చేరువగావడం గాని, క్యాన్సర్ రోగానికి గురికావడం గాని జరుగుతుంది. చెమట అధికం. క్యాన్సర్ పుండ్లకు గురికావచ్చు. పుండ్ల నుండి రక్తస్రావాలు, చీము పట్టడం గమనించవచ్చు. దుస్తులు నడుము చుట్టూ బిగుతుగా ఉన్నట్లనిపిస్తాయి. చల్లటి గాలి పీలిస్తే